కాసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

కులకచర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కులకచర్ల, మే 2 : కులకచర్ల మండల కేంద్రంలో గురువారం చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణలో అత్య ధిక పార్లమెంటు స్థానాలను గెలిస్తే కేంద్రంలో మళ్లీ బీఆర్ఎస్ హవా ఉం టుందని పేర్కొన్నారు. బీసీ ముదిరాజ్ వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే మన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భృంగి శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు సత్తయ్య, నాయ కులు జెట్టిగాళ్ల వెంకటయ్య, లక్ష్మయ్య, అంజయ్య, రుక్మొద్దీన్, కృష్ణయ్య, రమేశ్, బిచ్చయ్య, కాంగారి బాలు, నసీర్, కటికె నరేశ్, సయ్యద్ పాల్గొన్నారు.



మర్పల్లిలో జడ్పీటీసీ మధుకర్, బీఆర్ఎస్ శ్రేణులు..

మర్పల్లి: చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా గురువారం మండల కేంద్రంలో జడ్పీటీసీ మధుకర్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చిందని ఆరోపించారు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందటంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గఫార్, రమేశ్ మిత్ర, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



కులకచర్ల: మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం

■ ఆరు గ్యారెంటీలతో మోసం..

కూలీలకు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

బొంరాస్‌పేట, మే 2 : ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, బీజేపీ నాయకులు బాబయ్య నాయుడు విమర్శించారు. బీజేపీ మహ బూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా గురువారం మండలంలోని బొంరాస్‌పేట, వడిచెర్ల, మహంతీపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్ర మంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, జగదీశ్, జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊరెనికితండాకు చెందిన రఘు, సాగర్, శంకర్, మోహన్, హోబ్యా, సుభాష్ బీజేపీలో చేరారు. అంతకుముందు బొంరాస్‌పేట చెరువులో ఒండ్రుమట్టి తొలగింపు పనుల్లో పాల్గొన్న ఉపాధి కూలీలకు బీజేపీ నాయకులు వాటర్ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

■ బీజేపీని నమ్మితే మోసమే..

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వికారాబాద్, మే 2 : బీజేపీని నమ్మితే మోసపోవడం ఖాయమని వికారాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని కన్యాలాల్ బాగ్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి నోచుకోకుండా ఆగం అయిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ ముత్తహర్‌షరీఫ్, కౌన్సిలర్లు చందర్‌నాయక్, స్వాతి, గాయత్రి, మురళి, నాయకులు శ్రీనివాస్, లక్ష్మణ్, మోముళ్ల రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

■ కాంగ్రెస్‌లో చేరికలు..



బొంరాస్‌పేట, మే 2 : మండలంలోని వడిచెర్ల మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి తదితరులు గురువారం కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తిరుపతిరెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పార్టీ నాయకులు వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెంకటేశం కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, మే 2 : బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారో గ్యంతో మృతిచెందిన పోలీస్ కానిస్టేబుల్ కె.వెంకటేశం కుటుంబ సభ్యులకు జిల్లా కో ఆప రేటివ్ సొసైటీ తరపున రూ. 50ల చెక్కును గురువారం ఎస్పీ కోటిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్, కో ఆపరేటివ్ ఎస్సై ఫయాజ్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట కాంగ్రెస్‌లో వర్గపోరు

నవాబుపేట, మే 2 : మండలంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మొద లైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్లిన వారికి కాంగ్రెస్‌లో ముందునుంచి ఉన్న వారికి మధ్య వర్గపోరు కుస్తీపడే స్థాయికి చేరింది. గురువారం మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరుగగా మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్‌భరత్ హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీలో మండల సర్పంచుల ఫోరం అధ్య క్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన యెల్లకొండ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డికి, అదే యెల్లకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కుడికి వేదికపైనే మాటామాటా పెరిగి కొట్టుకునే స్థాయికి చేరుకున్నది. వెంకట్‌రెడ్డి వ్యవహారశైలి మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. రావుగారి వెంకట్‌రెడ్డి ఎమ్మెల్యే యాదయ్య పుణ్యమా అని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడి వరకు ఎదిగావు.., బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత తన స్వలాభం కోసం కాంగ్రెస్‌లోకి వచ్చి తన ఇష్టం వచ్చినట్లు క్రమశిక్షణా రహితంగా మాట్లాడడం సరికాదని పార్టీ నేతలు సూచించారు.

గొడవపడి వేదికపైనుంచి కిందకు వస్తున్న వెంకట్‌రెడ్డి

సర్దిచెబుతున్న మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, భీమ్‌భరత్

కొనసాగుతున్న తనిఖీలు

రూ. 21.61కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, మే 2, (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.21.61కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.13.82 కోట్ల విలువజేసే ఇతర వస్తువులు, 26,474.735 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 266 మందిపై కేసులు నమోదు చేసి, 262 మందిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపా రు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 562 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 364 మందిపై ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 3,073 లైసెన్స్ ఆయుధాలను కూడా డిపాజిట్ చేసినట్లు రొనాల్డ్‌రాస్ తెలిపారు. తాజా గా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.4 లక్షల నగదు, రూ.6.42 లక్షల విలువైన వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

రైల్వేస్టేషన్‌లో 2 లక్షలు ..

మారేడ్‌పల్లి, మే 2: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చేపట్టిన తని ఖీల్లో ఓ వ్యక్తి నుంచి రూ. 2.30 లక్షల నగదును రైల్వే పోలీ

సులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ కథనం ప్రకారం.. గుంటూరు ప్రాంతానికి చెందిన సీతా రామారావు హైదరాబాద్‌కు వచ్చి మల్కాజిగిరిలో ఉంటు న్నారు. ఏపీలోని మంగళగిరిలో భూమి రిజిస్ట్రేషన్ పనులు ఉండటంతో రూ.2.30 లక్షల నగదు తీసుకొని అక్కడికి రైలులో వెళ్లేందుకు గురువారం ఉదయం సికింద్రాబాద్ స్టేష న్‌కు వచ్చాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అప్పటికే పోలీ సులు తనిఖీ చేస్తున్నారు. సీతారామారావు బ్యాగును కూడా తనిఖీ చేయగా నగదు బయటపడింది. ఈ నగదుకు సంబం ధించిన సరైన పత్రాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు రైల్వే ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

తనిఖీల్లో మద్యం పట్టివేత

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టిన సైబ రాబాద్ పోలీసులు గురువారం కమిషనరేట్ పరిధిలోని వేర్వేరు ఠాణాల పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లలో రూ.37 లక్షల విలువజేసే మద్యం పట్టుకుని సీజ్ చేశారు. బాచుపల్లి పీఎస్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ. 21,53,470 విలువజేసే 2597.88 లీటర్ల మద్యం, పేట్‌బషీ రాబాద్ పీఎస్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.15,46,340 విలువజేసే 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశారు. కేపీహెచ్‌బీ పరిధిలో రేడియం ట్ మనీ లాజిస్టిక్ వాహనంలో తరలిస్తున్న రూ.1,24,626 నగదును ఎస్ఓటీ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.

నాంపల్లిలో రూ. 9 లక్షలు..

తెలుగు యూనివర్సిటీ, మే 2: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాంపల్లి రైల్వే స్టేషన్‌లో నిఘాను పెంచిన ఆర్పీఎఫ్ పోలీసులకు గురువారం సాయంత్రం ఓ ప్రయాణికుడి నుంచి రూ. 9 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన ఆధారాలు చూపకపోవడంతో ఎన్నికల అధికారులకు అప్పగిం చినట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

మంటల్లో పడి.. సజీవదహనం

శేరిలింగంపల్లి, మే 2: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మంటల్లో పడి సజీవదహనమయ్యా డు. ఈ ఘటన రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథ నం ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెం దిన దుంపాక బాబు (33) బతుకుదెరువు నిమి త్తం నగరానికి వలసవచ్చి హఫీజ్‌పేటలో ఉంటున్నాడు. అతడు కూలీ. మద్యానికి బానిసైన బాబు రోజువారీ మాదిరిగానే బుధవారం కూలీ పనులకు వెళ్లి తిరిగి రాత్రి ఇం టికి వెళ్లలేదు. అంజయ్యనగర్ రాంకీ రోడ్డు మూల మలుపు వద్ద ఉన్న చెత్త డంప్‌లో వచ్చిన మంటల్లో పడి ఓ వ్యక్తి సజీవ దహనమైనట్లు స్థానికులు గుర్తించి, ఈ విష యా న్ని గురువారం రాయదుర్గం పోలీసు లకు తెలిపారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతదేహాన్ని చూసి, మృతుడు బాబుగా గుర్తించారు. తాగిన మైకంలో మంటల్లో పడి ఉంటాడని పోలీసులు అను మానిస్తున్నారు. మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రాత్రి 12 తర్వాత పాన్‌షాపులు.. జైలుశిక్ష

హిమాయత్‌నగర్, మే 2: ప్రభుత్వ నిబం ధనలు పాటించకుండా అర్ధరాత్రి వరకు పాన్‌షాపులను తెరిచి ఉంచి, అమ్మకాలు సాగిస్తున్న ముగ్గురు నిర్వాహకులకు నాంపల్లి కోర్టు ఐదు రోజులు జైలు శిక్షను విధించింది. నారాయణగూడ అడ్మిన్ ఎస్సై నరేశ్‌కుమార్ కథనం ప్రకారం.. హైదర్ గూడ, దత్తానగర్ ప్రాంతాల్లో మహ్మద్ అతీక్ (21), మహ్మద్ సల్మాన్ (21), మహ్మద్ అర్షద్(32) నిబంధనలను అతిక్ర మించి అర్ధరాత్రి దాటిన తరువాత కూడా అమ్మకాలు చేస్తుండటంతో నారాయణ గూడ పోలీసులు పలుమార్లు వారిపై కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ యథావిధిగా దందాను కొనసాగిస్తున్నారు. వీరిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించగా.. నాంపల్లి ఐదో స్పెషల్ ఎంఎం కోర్టు ఐదు రోజుల పాటు జైలు శిక్ష విధించిందని ఎస్సై తెలిపారు.

ఐఐటీ పీహెచ్‌డీ స్టూడెంట్.. అనారోగ్యంతో ఆత్మహత్య

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ఐఐటీ పీహెచ్‌డీ విద్యార్థిని ఆత్మ హత్య చేసుకున్నది. ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. కేరళకు చెందిన యాసిర్ సిద్దిఖీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. మూడేండ్ల కిందట తౌసిఫియా అలావీ(28) తో వివాహమైంది. ఆరునెలల కిందట సమతాకాలనీలోని బిలాల్ మజీద్ సమీ పంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ పెంట్‌హౌజ్‌లో వీరిద్దరూ అద్దెకు దిగారు. తౌసిఫియా అలావీ హైద రాబాద్ ఐఐటీలో పీహెచ్‌డీ చేస్తున్నది. కాగా, గత కొన్నేళ్లుగా తీవ్రమైన ఆర్థరైటిస్, రుతుసంబం ధమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తౌసిఫియా డిప్రెషన్‌తో బాధపడుతున్నది. తన అనారోగ్యంతో అందరినీ ఇబ్బందులు పెడుతున్నానంటూ తరచూ కుటుంబ సభ్యులకు చెప్పేది. ఈ క్రమం లో బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తౌసిఫియా అలావి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన భర్త యాసిర్ సిద్దిఖీ చూడగా.. బెడ్‌రూమ్‌లో భార్య మృతదేహం కనిపించింది. ఈ మేరకు ఇంటి యజమాని సయ్యద్ అబ్దుల్ హసీబ్‌కు సమాచారం ఇవ్వగా.. అతడు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చని పోవడానికి ముందు తౌసిఫియా తన స్నేహితులకు మెయిల్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తన ఆరోగ్యం రోజురోజుకూ పాడవుతున్నదని, తాను అందరికీ భారంగా మారుతున్నందున, అందరినీ బాధపెట్టి వెళ్లిపోతున్నానంటూ మెయిల్‌లో పేర్కొన్నట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకి తరలించారు.

తప్పడు లెక్కలు చూపించి.. వాడుకొని

బంజారాహిల్స్, మే 2: పనిచేస్తున్న సంస్థకు తోకరా వేసిన ఉద్యోగిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేష న్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 63లోని ట్రీ ఇన్ అనే హోటల్‌లో దండు సుధాకర్ నాలుగేండ్లుగా రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నాడు. రోజు వారీ కలెక్షన్లను, బాంకెట్ హాల్ బుకింగ్స్.. తదితర పనులను సుధాకర్ చూస్తుంటాడు. కాగా, ఇటీవల హోటల్‌కు సంబంధించిన లెక్కలు చూస్తుండగా.. కస్టమర్ల నుంచి వచ్చిన అమౌం ట్‌లో సుమారు రూ.6 లక్షలు తగ్గినట్లు తేలింది. దీంతో హోటల్ నిర్వాహకుడు వల్లభనేని కృష్ణ మోహన్ బాబు నిలదీయగా.. తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు సుధాకర్ అంగీ కరించాడు. నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తానని చెప్పడంతో పనిలో కొనసాగిస్తున్నారు. ఇటీవల మరో కస్టమర్ నుంచి రూ.3లక్షలు తీసుకుని బాంకెట్ హాల్ బుకింగ్ చేస్తానని మోసం చేసి నట్లు బయట పడింది. దీంతో తమను మోసం చేసిన సుధాకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ యజమాని కృష్ణమోహన్ బాబు గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీ 406, 408, 420 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నల్లమందు తయారీ కేంద్రంపై దాడి

బండ్లగూడ, మే 2: నల్లమందు తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి, రూ.కోటి 73లక్షల విలువజేసే ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నా రు. ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ వివరాలను వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో హజార్, ఓంప్రకాశ్ కలిసి నల్ల మందును తయారు చేసి, విక్రయిస్తున్నట్టు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు కలిసి నల్లమందు తయారీ కేంద్రంపై గురు వారం దాడిచేశారు. రూ. కోటి 73 లక్షల విలువజేసే ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. హజార్ అరెస్టు చేసి, పరా రీలో ఉన్న ఓంప్రకాశ్ కోసం గాలిస్తున్నారు.

మహిళలపై లైంగిక వేధింపులు

హైకోర్టు మాజీ జీపీపై కేసు నమోదు

పలువురు ఆకతాయిలకు జైలు శిక్ష

మహిళా భద్రత డీసీపీ కవిత

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): షీ టీమ్స్‌కు వచ్చే ఫిర్యాదులతో పాటు రెడ్‌హ్యాం డెడ్‌గా పోకిరీలను పట్టుకొని, కోర్టు ముందు నిలబెడుతున్నామని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సిటీ మహిళా భద్రత డీసీపీ కవిత సూచించారు. మాజీ హైకోర్టు జీపీ ఎ.సంజయ్‌కుమార్ కోర్టు ఆవరణలో బాధితురాలితో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు పాల్పడుతూ బ్లాక్‌మెయి లింగ్ చేస్తున్నాడంటూ వచ్చిన ఫిర్యాదుపై చార్మినార్‌లో కేసు నమోదు చేయించి, కేసు

దర్యాప్తును పరిశీలించామని డీసీపీ తెలిపారు. కేసు దర్యాప్తులో ఉండగా, నిందితుడికి నోటీ సులు జారీ చేశామన్నారు. ఇదిలాఉండగా.. పదకొండో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట మరో కేసుకు సంబంధించిన నిందితుడిని ప్రవేశపెట్టగా.. ఆరు రోజుల జైలు శిక్ష, రూ. 200 జరిమానా, అలాగే, ఒకటో స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ఎదుట రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఐదుగురిని ప్రవేశపె ట్టగా.. వారికి రెండు రోజుల జైలు శిక్ష, రూ. 200 జరిమానా, అలాగే, మరో వ్యక్తికి 5 రోజుల జైలు, రూ. 200 జరిమానా విధిస్తూ కోర్టులు తీర్పు చెప్పాయని డీసీపీ వివరిం చారు.

ఎస్సైనే దోచుకున్న దొంగల అరెస్టు

కాచిగూడ, మే 2: రైల్వే స్టేషన్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు యువకులను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ ఎస్ఎన్. జావేద్, కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గోకర్ నాథ్ మాల్ కథనం ప్రకారం.. చంచల్‌గూడకు చెందిన మహ్మద్ ఇబ్రహీం (23), పిసల్ బండ నివాసి మహ్మద్ తౌహీద్(19), మాద న్నపేటకు చెందిన మహ్మద్ అనాసుద్దీన్(19) పాత నేరస్తుడు. పిసల్‌బండ ప్రాంతానికి చెందిన మహ్మద్ ముఖీత్(19) పాత నేర స్తుడు. ఈ నలుగురు యువకులు కలిసి జులాయిలుగా తిరుగుతూ రైల్వేస్టేషన్లలో ప్ర యాణికుల బ్యాగులోంచి నగదు, సెల్‌ఫో న్లను దొంగిలిస్తున్నారు. వాటిని విక్రయిం చగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తు న్నారు. ఈ క్రమంలోనే మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన డి.ప్రసాద్‌ను కూడా బెది రించి దోచుకున్నారు. ప్రసాద్ వెస్ట్‌బెంగాల్ లోని డార్జిలింగ్ పట్టణంలోని సీఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లడానికి అతడు గత నెల 26న అర్ధరాత్రి ఎంఎంటీ ఎస్ రైల్లో ప్రయాణిస్తున్నాడు. అతడిని నలు గురు యువకులు చాకుతో బెదిరించి, దాడి చేసి 2.5 తులాల బంగారు నగలు, రూ.700 నగదు, 2 సెల్‌ఫోన్లు దొంగిలించుకుని ఉప్పు గూడ రైల్వేస్టేషన్‌లో దిగి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు.. ఘటనా స్థలం లభించిన సీసీ ఫుటేజీల ఆధారంగా మలక్ పేట రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరు గుతుండగా ఆ నలుగురిని అదుపులోకి తీసు కొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచార ణలో నేరం అంగీకరించారు. వారి నుంచి 17 గ్రాముల బంగారు నగలు, రెండు చాకులు, ఖరీదైన ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, గురు వారం రిమాండ్‌కు తరలించినట్లు రైల్వే ఇన్ స్పెక్టర్ తెలిపారు.

పీ2పీ క్రిప్టోట్రేడింగ్ చేస్తున్నారా.. జాగ్రత్త!

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ చెల్లింపులు వంటివి పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు సైతం రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా పెట్టుబ డులు, పార్ట్ టైమ్ జాబ్స్, గిఫ్ట్‌ల పేరుతోనే కాకుండా.. ఈ మధ్య కాలంలో పీర్ టు పీర్ (పి 2 పి) క్రిప్టో ట్రేడింగ్ మోసాలు పెరిగి పోతున్నట్లు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తు న్నారు. పీ2పీ పద్ధతిన క్రిప్టో ట్రేడింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ఇందులో ఎక్కువగా మోసాగాళ్లే ఉంటున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. ప్రజలు పీ2పీ క్రిప్టో ట్రేడింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఏదైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

పెద్దేముల్ మే 2: మండల పరిధిలోని అడికిచెర్ల గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మృతురాలి అంత్యక్రి యల నిమిత్తం రూ. ఐదు వేల ఆర్థిక సాయాన్ని అడికిచెర్ల మాజీ సర్పంచ్ బి.జనార్దన్ రెడ్డితో అందజేశారు.

దోమ : మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన పిల్లి రాములు బుధవారం రాత్రి మృతి చెందాడు. కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి తన అనుచరులతో అంత్య క్రియ లకు కోసం రూ. ఐదువేలు అందజేశారు.

గూండాలతో బెదిరించినందుకు బండ్ల గణేశ్‌పై క్రిమినల్ కేసు

బంజారాహిల్స్,మే 2: ఇంట్లో అద్దెకు దిగి, ఖాళీ చేయకపోగా తన ఇంట్లోకి వెళ్లకుండా రౌడీల సాయంతో అడ్డుకుని బెదిరింపులకు దిగాడంటూ హీరా గ్రూప్ సీఈవో నౌహీరాషేక్ ఇచ్చిన ఫిర్యాదుతో సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్‌పై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్ సైట్-2లోని నౌహీరాషేక్‌కు చెందిన సుమారు రూ.75 కోట్ల విలువైన భవనాన్ని 11 నెలల అగ్రిమెంట్‌తో మూడేండ్ల కిందట బండ్ల గణేశ్‌కు అద్దెకు ఇచ్చారు. ఆ తర్వాత హీరా గ్రూప్ సీఈవోగా ఉన్న నౌహీరా షేక్‌పై ఈడీ కేసులు నమోదయ్యాయి. దీంతో ఆమె పేరుతో ఉన్న అనేక ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలి సిందే. ఈ క్రమంలో ఫిలింనగర్ సైట్-2లోని భవనాన్ని కూడా ఈడీ అటాచ్ చేసింది. కాగా, ఇటీవల జైలు నుంచి విడుదలైన నౌహీరా షేక్ తన ఆస్తులను విక్రయించి, బాధితులకు బకాయిలు చెల్లించేందుకు ప్రయత్ని స్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 15న బండ్ల గణేశ్ అద్దెకు ఉంటున్న భవనం వద్దకు వెళ్లగా వాగ్వాదం చోటు చేసుకుంది. ఇల్లు ఖాళీ చేయాలని చెప్పేందుకు వెళ్లిన తనను బండ్ల గణేశ్‌తో పాటు అతడి వెంట ఉన్న గూండాలు తీవ్రస్థాయిలో బెదిరించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తనపైనే కేసు పెట్టారని పేర్కొంటూ ఇటీవల డీజీపీకి ఫిర్యాదు చేశారు. నౌహీరా షేక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం నిర్మాత బండ్ల గణేశ్‌తో పాటు ఇతరుల